విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news



ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
26-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 147

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## భారత్, ఇరాన్ బంధంపై ఖమేనీ ప్రతినిధి కీలక వ్యాఖ్యలు

ఇరుదేశాల మధ్య బంధం వందల ఏళ్ల నాటిదన్న అబ్దుల్ మాజిద్

ఇరాన్, భారత్ మధ్య సంబంధాలు, సహకారం ఉండాలని ఖమేనీ కోరుకుంటున్నారని వ్యాఖ్య

తాము కూడా గణితం, ఖగోళశాస్త్రం, వైద్య విద్యను చదువుతున్నామని వెల్లడి

2లో



## సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

హరీశ్ రావు సంచలన ఆరోపణలు

సింగరేణిలో భారీ అవినీతి జరిగిందన్న హరీశ్ రావు

సీఎం రేవంత్ సూత్రధారని, ఆయన బావమరిది లబ్ధిదారుడని ఆరోపణ

సైట్ విజిట్ సర్టిఫికెట్ టెండర్లను రద్దు చేసి, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్

సింగరేణి లాభాలను దాచిపెట్టి కార్మికుల బోనస్ తగ్గించారని విమర్శ



# సమరానికి సై

- మునిసిపల్ ఎన్నికల బరిలోకి జాగృతి
- సింహం గుర్తుతో పోటీకి కవిత నిర్ణయం
- ఆ గుర్తు కలిగిన ఫార్వర్డ్ బ్లాక్ తో మంతనాలు
- మరోవైపు పార్టీ రిజిస్ట్రేషన్ కోసం ప్రయత్నాలు
- మూడు నెలలు పట్టనుండడంతో తాత్కాలిక గుర్తు
- బీఆర్ఎస్‌పై ప్రభావం ఎంత ఉంటుందన్న చర్చ

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎట్టకేలకు తన సొంత వేదిక తరఫున ఎన్నికల రణక్షేత్రంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. రానున్న మునిసిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి తరఫున అభ్యర్థులను బరిలోకి దించాలని నిర్ణయించారు. తద్వారా రాజకీయంగా తాను క్రియాశీలకం అవుతున్నాననే సందేశం ఇవ్వనున్నారు. దీంతో కవిత పార్టీ ప్రభావం ఎవరిపై ఎంత ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

(ప్రభాత సూర్య ,తెలంగాణ బ్యూరో )

తండ్రి, సోదరుడితో విభేదించి బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల కవిత.. సొంత పార్టీ పెడతారన్న అభిప్రాయాలు కొలిక్కివచ్చాయి. తాను నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థ తెలంగాణ జాగృతినే పార్టీగా మారుస్తున్నట్లు దాదాపు ఖాయమైంది.

2లో



# వికసించిన పద్మాలు

## ప్రతిష్టాత్మక పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

ఈ ఏడాది మొత్తం 131 మందికి పద్మ అవార్డులు

- ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్?
- 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు
- ధర్మేంద్ర, వీఎస్ అచ్యుతానందన్?లకు పద్మవిభూషణ్?..
- మమ్ముట్టి, అల్కా యాగ్నిక్‌లకు పద్మభూషణ్
- రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్, మురళీమోహన్‌లకు పద్మశ్రీ
- తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులకు దక్కిన గౌరవం



న్యూఢిల్లీ: గణతంత్ర దినోత్సవ వేళ కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మ అవార్డులను ప్రకటించింది. 2026 సంవత్సరానికి గాను ఆదివారం విడుదల చేసిన ఈ జాబితాలో వివిధ రంగాలకు చెందిన 131 మంది ప్రముఖులకు స్థానం దక్కింది. ఇందులో 5 పద్మవిభూషణ్, 13 పద్మభూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి.

2లో

## హెచ్-1బీ ఇంటర్వ్యూలు ఇప్పట్లో లేనట్టే..

2027కి వాయిదా వేసినట్టు అభ్యర్థులకు మెయిల్స్

సోషల్ మీడియా తనిఖీ నిబంధనలే కారణమా


కుటుంబానికి దూరంగా ఇండియన్ ప్రొఫెషనల్స్




న్యూఢిల్లీ : భారత దేశంలోని అమెరికన్ కాన్సులేట్లలో హెచ్?-1బీ వీసా స్టాంపింగ్ ఇంటర్వ్యూలు పదే పదే వాయిదా పడుతున్నాయి.దీంతో వేలాది మంది ఇండియన్? ప్రొఫెషనల్స్ భవితవ్యం అనిశ్చితిలో పడింది. చాలా మంది తమ కుటుంబాలకు, అమెరికాలోని ఉద్యోగాలకు దూరమవుతున్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

- ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం
- పార్లమెంటు బడ్జెట్ సమావేశాలపై టీడీపీ ఎంపీలతో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అత్యధిక నిధులు రాబట్టాలని ఎంపీలకు స్పష్టమైన ఆదేశం
- అమరావతికి రెండో విడత నిధులు, పోలవరం పూర్తికి సహకారం కోరాలని సూచన
- విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపు






2లో

## లొంగిపోయిన మావోయిస్టులకు ఆధార్ కార్డులు!

బ్యాంకు ఖాతాల్లో రివార్డు డబ్బు వేసేందుకు వీలుగా..

ఖాతాల కోసం పాన్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డుల జారీ

స్కూళ్ల నుంచి 50 ఏళ్ల కిందటి బోనఫైడ్ సర్టిఫికెట్ల సేకరణ

ఆగమేఘాల మీద ధ్రువీకరణలు ఇప్పిస్తున్న పోలీస్ శాఖ

కరీంనగర్: ఆపరేషన్ కగార్ ఫలితాలు కనిపిస్తున్నాయి. దండకారణ్యంలో ఆయుధాలతో పోరులో అలిసిపోయిన మావోలు

# అంతులేని విషాదం

## నాంపల్లి అగ్ని ప్రమాదంలో ఐదుగురు మృతి


2లో

- మృతుల్లో మహిళతో పాటు ఇద్దరు చిన్నారులు
- సెల్లార్‌లో ఫర్నిచర్, కెమికల్స్‌తో మంటల వ్యాప్తి
- 22 గంటల పాటు 23 ఫైరింజన్లతో సహాయక చర్యలు
- భవన యజమానిని అరెస్ట్ చేసిన పోలీసులు



అబిడ్స్‌సుల్తాన్‌బజార్, జనవరి : హైదరాబాద్ నాంపల్లి స్టేషన్ రోడ్‌లోని బచాస్ ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం ఘటనలో ఐదుగురు మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, ఒక మహిళతో పాటు వారిని కాపాడేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. ప్లాస్టిక్ కెమికల్స్ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి విషపూరిత పొగతో ఊపిరాడక మరనాలు సంభవించాయని అధికారులు తెలిపారు.

# సమరానికి సై



ఉండి.. ఆయా రాజకీయ పార్టీల నుంచి టికెట్ దక్కే అవకాశాలు లేని నాయకులు ఎందరో ప్రత్యామ్నాయ వేదిక కోసం చూస్తుంటారు. ఏ వేదిక లేనివారు స్వంతంత్రంగా పోటీకి సిద్ధపడుతుంటారు. ఈ నేపథ్యంలో అలాంటి వారందరినీ తమ అభ్యర్థులుగా బరిలోకి దించితే రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ప్రారంభానికి ముందే ఒక ఊపు వస్తుందని కవిత భావిస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

అయితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసేందుకు మూడు నెలల సమయం పడుతుందని తెలుస్తోంది. కానీ, ఈలోగానే మునిసిపాలిటీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఈ ఎన్నికల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ తమ అభ్యర్థులను బరిలోకి దించాలని కవిత నిర్ణయించారు. ఈ పోటీ అన్నది పార్టీ నిర్మాణానికి, బలాన్ని పెంచుకునేందుకు ఉపయోగపడు తుందని భావిస్తున్నారు. అయితే పార్టీ రిజిస్ట్రేషన్ ఇంకా పూర్తి కానందున.. తమ అభ్యర్థులంతా ఒకే గుర్తుపై పోటీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఆమె అన్వేషిస్తున్నారు. ఇందులో భాగంగా.. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్ బీ)ను సంప్రదిస్తున్నారు. ఆ పార్టీకి చెందిన సింహం గుర్తును తమ అభ్యర్థులకు ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు. అంటే.. కవిత తరఫు అభ్యర్థులంతా అధికారికంగా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులుగా పోటీ చేయనున్నారు.

**ఔత్సాహికులు ఎందరో..**

కవిత పార్టీ ఎన్నికల బరిలోకి దిగితే పోటీకి ముందుకొచ్చేవారు ఎవరు అన్న చర్చ అప్పుడే మొదలైంది. వాస్తవానికి కవిత బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా కార్యకలాపాలు చేపట్టినప్పుడు గానీ, ఆ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురయ్యాక గానీ.. గులాబీ నేతలెవరూ ఆమె వెంట రాలేదు. ఇప్పటికీ బీఆర్ఎస్ నేతలెవరూ ఆమెకు మద్దతుగా ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. దీంతో కవితకు మాతృ పార్టీ నుంచి, ఆ పార్టీ కింది స్థాయిలో ఉన్న క్యాడర్ నుంచి ఎటువంటి మద్దతు ఉండబోదని తేలిపోయింది. దీంతో క్షేత్ర స్థాయి నుంచి పార్టీని కొత్తవారితోనే నిర్మించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. 2028 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా పార్టీ పెడుతున్న కవిత.. తన కార్యాచరణ కూడా ఆ దిశగానే మొదలుపెట్టారు. అయితే నాయకులు, కిందిస్థాయిలో కార్యకర్తలను తన పార్టీవైపు ఆకర్షించాలంటే ఎన్నికలను అస్త్రంగా వాడుకోవాలనే నిర్ణయానికి వచ్చారు. పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరిగేవి కానందున.. వాటికి దూరంగా ఉన్నారు. ఇప్పుడు జరగబోయే మునిసిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పార్టీ గుర్తులపైనే జరగనుండడంతో ఇదే అదనుగా ఆమె భావిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉత్సాహం

## ఏ పార్టీపై ఎంత ప్రభావం?

కవిత పార్టీ మునిపల్ ఎన్నికల బరిలోకి దిగితే.. ఏ రాజకీయ పార్టీపై ఎంత ప్రభావం పడుతుందన్న చర్చ మొదలైంది. రాజకీయంగా కవిత పుట్టింది, పెరిగింది బీఆర్ఎస్ లో అయినందున.. ఆ పార్టీలో ఆమెకు చాలా మంది అభిమానులు ఉన్నారు. కానీ.. పార్టీ అధినాయకత్వం ఆదేశాలతో వారెవరూ కవిత వైపు రావడంలేదు. అయితే ఎన్నికల్లో మాత్రం కవిత తరఫు అభ్యర్థులకు కొంతమేరకు వారు మద్దతు తెలిపే అవకాశాలు లేకపోలేదు. దీంతో ఎంత లేదన్నా బీఆర్ఎస్ విజయావకాశాలపై కవిత పార్టీ ప్రభావం ఎంతో కొంత ఉండకపోదు. ఇక కాంగ్రెస్, బీజేపీలపై ఏ మేరకు ఉంటుందన్నది.. ఆ పార్టీలు నిలిపే అభ్యర్థులపై ఆధారపడి ఉండనుంది. మునిసిపల్, పరిషత్ ఎన్నికల్లో రాజకీయ పార్టీలతోపాటు స్థానిక సమీకరణాలపై ఆధారపడి కూడా విజయావకాశాలు ఉంటాయి. దీంతో ఆయా పరిస్థితులను తనకు అనుకూలంగా మలచుకునేలా అభ్యర్థులను నిలబెట్టగలిగితే బీఆర్ఎస్ తోపాటు కాంగ్రెస్, బీజేపీ పైనా కవిత పార్టీ ప్రభావం చూపుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## భారత్, ఇరాన్ బంధంపై ఖమేనీ ప్రతినిధి కీలక వ్యాఖ్యలు



భారతదేశం, ఇరాన్‌ల సంబంధాలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ప్రతినిధి అబ్దుల్ మాజిద్ హకీమ్ ఇలాహీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశానికి చెందిన ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఇరుదేశాల మధ్య బంధం వందల ఏళ్ల నాటిదని అన్నారు. భారత్ భాగస్వామిగా ఉన్న చాబహార్ పోర్టు పురోగతిపై ఆయన పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరాన్, భారత్ మధ్య మంచి సంబంధాలు, సహకారం ఉండాలని ఇరాన్ సుప్రీం లీడర్ కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఇతర దేశాల ఆంక్షల వల్ల భారత్ ఎప్పుడూ ప్రభావితం కాలేదని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు మూడువేల ఏళ్ల నాటివని గుర్తు చేశారు. ఆ సమయంలో భారతదేశానికి చెందిన తాత్విక పుస్తకాలు ఉపయోగించేవాళ్లమని అన్నారు. ప్రస్తుతం తమ విశ్వవిద్యాలయాల్లో కూడా గణితం, ఖగోళశాస్త్రం, వైద్య విద్యను చదువుతున్నామని అన్నారు. కొన్ని అంతర్జాతీయ సంస్థలు ఇరాన్?పై ఆంక్షలు విధించడంతో పాటు అణు కేంద్రాలపై నిఘా పెట్టి ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయని ఆరోపించారు. ఇదిలా ఉండగా, ఇరాన్?లో ఇటీవల నిరసనలను విమర్శిస్తూ ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి అత్యవసర సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానానికి భారత్ వ్యతిరేకంగా ఓటు వేసింది. దీనిపై భారత్?లోని ఇరాన్ రాయబారి మహ్మద్ పథాలి స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## అంతులేని విషాదం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం ఉదయం మొదట ఒక మృతదేహాన్ని వెలికితీయగా, ఆ తర్వాత మిగతావి బయటకు తీసుకొచ్చారు. ఇందులో ఇద్దరు పిల్లలు ఒకరినొకరు అతుక్కుని అలాగే ఉన్నారని, మహిళ అక్కడ ఉన్న రూమ్‌లో విగతజీవిగా పడి ఉందని, మిగతా ఇద్దరి మృతదేహాలు సెల్లార్?లో తలొకచోట పడి ఉన్నాయని రెస్క్యూ టీమ్స్ చెప్పాయి. సుమారుగా 22 గంటల పాటు పెద్ద ఎత్తున శ్రమించి మంటలు, పొగను అదుపులోకి తెచ్చిన తర్వాత భవనం సెల్లార్?నుంచి మృతదేహాలను రెస్క్యూటీమ్స్ వెలికితీశాయి. అనంతరం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. బేస్‌మెంట్‌ను పూర్తిగా దుర్వినియోగం చేశారని, ఈ ప్రమాదానికి కారణం ప్రాథమికంగా షార్ట్‌సర్క్యూట్ అని అధికారులు చెప్పారు. నాంపల్లి ఫర్నిచర్? దుకాణంలోని అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పరిహారం ప్రకటించారు.

**మృతులు వీరే..!**

నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురు మృతిచెందగా, అందులో ఒక మహిళతో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మృతులు భవన వాచ్‌మెన్ యాదయ్య, లక్ష్మి పిల్లలైన అఖిల్(11), ప్రణీత్(7), భవనంలో స్వీపర్‌గా పనిచేస్తున్న గుల్బర్గాకు చెందిన బెనాబి(50), ఫర్నిచర్ షాపులో పనిచేసే మహ్మద్ ఇంతియాజ్(26), డ్రైవర్ సయ్యద్? హబీబ్?(30)లుగా పోలీసులు గుర్తించారు. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం ఎర్రగళ్లపల్లికి చెందిన యాదయ్య పొట్టకూటి కోసం హైదరాబాద్‌కు వచ్చి ఈభవనంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. గన్‌ఫౌండ్రీలోని ఆలియా ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న అఖిల్, 3వ తరగతి చదువుతున్న ప్రణీత్?లు స్కూల్ కు పోకుండా ఇంట్లోనే ఉండి సెల్లార్?లో ఆడుకుంటూ అక్కడే చిక్కుకుపోయి దట్టమైన పొగకు ఊపిరాడక చనిపోయారు. సయ్యద్‌హబీబ్‌ది ముస్తఫానగర్‌లోని శాస్త్రిపురం కాగా మహ్మద్? ఇంతియాజ్?ది నాంపల్లిలోని సుభాన్‌పురాగా పోలీసులు తెలిపారు. ఈ ఐదుగురి మృతితో ఆ కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ధర్మేంద్రకు పద్మ విభూషణ్..

ఈసారి అవార్డు గ్రహీతల్లో 19 మంది మహిళలు ఉండగా, 16 మందికి మరణానంతరం పురస్కారాలు ప్రకటించారు. అలాగే విదేశీయులు, ఎన్నారైల విభాగంలో ఆరుగురు ఎంపికయ్యారు. కళలు, సామాజిక సేవ, ప్రజా వ్యవహారాలు, సైన్స్, వైద్యం, సాహిత్యం, క్రీడలు తదితర రంగాల్లో నిష్ణాతులైన వారికి పద్మ పురస్కారాలు ప్రకటించారు. దేశానికి అసాధారణ సేవలందించినందుకు ఇచ్చే పద్మవిభూషణ్ పురస్కారం ఈసారి బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్రసింగ్ దేవల్ (మహారాష్ట్ర), కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్‌లను మరణానంతరం వరించింది. వీరితో పాటు ప్రజా వ్యవహారాల విభాగంలో కె.టి.థామస్ (కేరళ), కళల విభాగంలో ఎన్.రాజమ్(ఉత్తరప్రదేశ్), సాహిత్యం, విద్య విభాగంలో పి.నారాయణన్ (కేరళ) ఈ అత్యున్నత గౌరవానికి ఎంపికయ్యారు. ఇక విశిష్ట సేవలకుగాను ఇచ్చే పద్మభూషణ్ జాబితాలో ప్రముఖ గాయని అల్కా యాగ్నిక్, మలయాళీ నటుడు మమ్ముట్టి, మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ, పారిశ్రామికవేత్త ఉదయ్ కోటక్, టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృత్‌రాజ్, ప్రచార రంగ దిగ్గజం పియూష్ పాండే వంటి వారున్నారు. తెలుగు రాష్ట్రాలకు ఈసారి పద్మ పురస్కారాల్లో పెద్దపీట దక్కింది. ఆంధ్రప్రదేశ్ నుంచి సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీమోహన్‌ను కళల విభాగంలో పద్మశ్రీ వరించింది. అలాగే గద్దె బాబూ




రాజేంద్ర ప్రసాద్(కళలు), మరణానంతరం గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్?(కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి(సాహిత్యం) ఆంధ్రప్రదేశ్? నుంచి ఎంపికయ్యారు. తెలంగాణ నుంచి ప్రముఖ కూచిపూడి నృత్యకారిణి దీపికారెడ్డి(కళలు), వైద్య రంగంలో గూడూరు వెంకట రావు, పాల్కొండ విజయ్‌ఆనంద్‌రెడ్డి పద్మశ్రీ అందుకోనున్నారు. సైన్స్ రంగంలో చంద్రమౌళి గద్దమణుగు, కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్, కుమారస్వామి తంగరాజ్, పశు సంవర్ధక విభాగంలో రామారెడ్డి మామిడి (మరణానంతరం) తెలంగాణ కీర్తిని ఇనుమడింపజేశారు. అలాగే.. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) మాజీ చైర్మన్, తెలంగాణలోని నల్గొండ జిల్లాకు చెందిన మామిడాల జగదీశ్ కుమార్ సాహిత్యం, విద్యా రంగంలో పద్మశ్రీ వరించింది. క్రీడా, సినీ రంగాలకు చెందిన పలువురు ఇతర ప్రముఖులకు కూడా పద్మశ్రీ దక్కింది. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, మహిళా క్రికెటర్ హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్, హాకీ క్రీడాకారిణి సవితా పునియాలను పద్మశ్రీ వరించింది.

## హెచ్-1బీ ఇంటర్వ్యూలు ఇప్పట్లో లేనట్టే..

2025 డిసెంబర్‌లో మొదటిసారి ఈ ఇంటర్వ్యూల ఆలస్యం గురించి బయటపడింది. ఆ తర్వాత 2026 మార్చికి, ఆ తర్వాత 2026 అక్టోబర్?కు వాయిదా పడ్డాయి. ఇక ఇప్పుడు 2027లో జరుగుతాయని చెప్పారు. ఈ పరిస్థితి ఇప్పట్లో మారే అవకాశం లేదని ఇమిగ్రేషన్? నిపుణులు అన్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న హెచ్-1బీ వర్కర్స్ వీసా స్టాంపింగ్ కోసం భారత దేశానికి రావడం మానుకోవాలని సలహా ఇచ్చారు. ఇంటర్వ్యూ తేదీలు వాయిదా పడటం కొనసాగుతుందని తెలిపారు.

**భారత్‌లోనే చిక్కుకుపోయిన అనేక మంది..**

ఎంప్లాయ్‌మెంట్ బేస్డ్‌వీసా దరఖాస్తుదారుల సామాజిక మాధ్యమాల ఖాతాలను తనిఖీ చేయడాన్ని తప్పనిసరి చేస్తూ 2025 డిసెంబర్ 15న కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. దీంతో హెచ్?-1బీ వీసా దరఖాస్తుల ఇంటర్వ్యూల వాయిదాల పర్వం ప్రారంభమైంది. ఇండియన్ నేషనల్స్‌వేరొక దేశంలో వీసా స్టాంపింగ్ చేయించుకునేవారు. దీనికి అమెరికన్? స్టేట్? డిపార్ట్‌మెంట్‌తెర దించింది. ఫలితంగా మన దేశంలోని కాన్సులేట్లపైన దరఖాస్తుదారులు ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది ప్రారంభంలోనే ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆశించిన దరఖాస్తుదారులకు ఏప్రిల్?, మే నెలల్లో లేదా 2027లో ఇంటర్వ్యూలు జరుగుతాయంటూ ఈ-మెయిల్స్ వస్తున్నాయి. ఈ విధంగా వాయిదా పడటం మునుపెన్నడూ జరగలేదని ఇమిగ్రేషన్ లాయర్లు చెప్తున్నారు. వేలాది మంది ఇండియన్ హెచ్-1బీ హోల్డింగ్ ప్రొఫెషనల్స్ వీసా స్టాంపింగ్ కోసం భారత దేశానికి వచ్చారు.

## సింగరేణి స్కామ్‌లో సీఎం రేవంత్ సూత్రధారి

(మొదటి పేజీ తరువాయి)

అవినీతిపై కేంద్రం మౌనం వీడాలని, బీజేపీ-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయని ఆరోపణ సింగరేణి కాలరీస్‌లో భారీ అవినీతి జరిగిందని, దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధనతో జారీ చేసిన టెండర్లన్నింటినీ తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ కుంభకోణంపై జ్యుడీషియల్ లేదా సీబీఐ విచారణ జరపాలని కోరారు. ఈ కుంభకోణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే సూత్రధారి అని, ఆయన బావమరిది సృజన్ రెడ్డి ప్రధాన లబ్ధిదారుడని హరీశ్ రావు ఆరోపించారు. నైనీ టెండర్?ను రద్దు చేయడమే ఇందులో తీవ్ర అక్రమాలు జరిగాయనడానికి నిదర్శనమని అన్నారు. సీఎంకు సన్నిహితులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకే టెండర్ నిబంధనలను మార్చారని విమర్శించారు. జనవరి 2025లో ఎలాంటి సైట్ విజిట్ నిబంధన లేకుండా అంచనా వ్యయం కంటే 7 శాతం తక్కువకు ఖరారైన భూపాలపల్లి పనుల టెండర్లను, మూడు నెలల్లోనే మే 2025లో కొత్త నిబంధనలతో ఎందుకు జారీ చేశారని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ మార్పుల వల్ల పోటీ తగ్గి, సీఎం బంధువుకు చెందిన కంపెనీకి అంచనా కంటే ఎక్కువ ధరకు పనులు అప్పగించారని ఆరోపించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానంతో మొదటి లబ్ధి పొందింది సృజన్ రెడ్డికి చెందిన 'శోధా కన్?స్ట్రక్షన్స్' అని ఆయన పేర్కొన్నారు. అవినీతిపై సూటిగా సమాధానం చెప్పకుండా, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సంబంధం లేని పత్రాలు చూపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హరీశ్ రావు విమర్శించారు. కుంభకోణానికి బాధ్యులెవరు, ఎంత నష్టం వాటిల్లింది, ఎవరు లబ్ధి పొందారనే మూడు ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. సింగరేణికి వచ్చిన సుమారు రూ. 6,900 కోట్ల లాభాలను కాంగ్రెస్ ప్రభుత్వం దాచిపెట్టి, కార్మికుల బోనస్?ను తగ్గించిందని కూడా ఆయన ఆరోపించారు. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం ఈ అవినీతిపై మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోందని, సింగరేణిని ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని విమర్శించారు.

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం..

(మొదటి పేజీ తరువాయి)

త్వరలో జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీలకు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యంగా అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం, విశాఖ రైల్వే జోన్?కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇప్పటికే అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో కూడా ఇదే తరహా సాయం కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, "పోలవరం ప్రాజెక్టును 2027 కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాము. ఆ దిశగా కేంద్రం కూడా సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎంపీలందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో, బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ వాణిని బలంగా వినిపించేందుకు టీడీపీ ఎంపీలు సిద్ధమవుతున్నారు.

## లొంగిపోయిన మావోయిస్టులకు ఆధార్ కార్డులు!

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్: ఆపరేషన్ కగార్ ఫలితాలు కనిపిస్తున్నాయి. దండకారణ్యంలో ఆయుధాలతో పోరులో అలిసిపోయిన మావోలు క్రమంగా లొంగుబాటు బాట పడుతున్నారు. వనం వీడి జనంలోకి వస్తున్న మావోలకు పోలీసులు పునరావాసం కింద వారి మీద ప్రకటించిన రివార్డులను లొంగిపోయినందుకు వారికే ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే, రివార్డుల చెక్కులను వీరికి ఇచ్చినా.. దాన్ని వీరు సొమ్ము చేసుకోవాలంటే తప్పకుండా వీరికి బ్యాంకు ఖాతాలు కావాల్సిందే. అందుకే, వాటి కోసం పోలీసుశాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. 2025 ఏడాదిలో జనవరి నుంచి డిసెంబర్? వరకు వందలాది మంది లొంగిపోయిన మావోలకు బ్యాంకు ఖాతాల కోసం పోలీసుశాఖ ఇపుడు ధ్రువీకరణ పత్రాలు సాధించే పనిలో పడింది. మావోయిస్టు కేంద్ర కమిటీలో అగ్రభాగాన తెలంగాణ వారే ఉన్నారు. అలాంటి అగ్రనేతల్లో కొందరు ఎదురుకాల్పుల్లో చనిపోగా.. మిగిలిన వారంతా లొంగిపోయారు. అడవిలో యుద్ధం కష్టమవడం, ప్రజల నుంచి మావోల ఉద్యమానికి మునుపటి తరహాలో ఆదరణ రాకపోవడం, ఆపరేషన్? కగార్? పేరుతో కేంద్రం మావోల ఏరివేతను ముమ్మరం చేయడంతో అనేకమంది అగ్రనేతలు పునరాలోచనలో పడ్డారు. సరిగ్గా అదే సమయంలో వీరిలో పలువురిని తెలంగాణ పోలీసులు రహస్యంగా సంప్రదించారు.

# క్లిష్టమైన విపుల్ శస్త్రచికిత్స ద్వారా రోగి ప్రాణాలను కాపాడిన యశోదా వైద్య బృందం



**నల్గొండ ప్రభాత సూర్య :** క్లిష్టమైన విపుల్ శస్త్ర చికిత్స ద్వారా హైదరాబాదులోని మలక్పేట యశోద ఆసుపత్రిలో రోగి ప్రాణాలను కాపాడినట్లు యశోద హాస్పిటల్ వైద్య బృందం తెలియజేసింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాల జిస్ట్ డాక్టర్ వెంకటేష్ శ్రీపతి మాట్లాడుతూ శాస్త్ర చికిత్స కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. జిల్లాలోని షాపల్లికి చెందిన ఉపేందర్ అనే వ్యక్తికి ఇమేజింగ్ , ప్యాంక్రియాసిస్ వల్ల తల భాగంలో గడ్డ ఏర్పడి విత్తనాలం ఒత్తిడికి గురై పిత్తరసం ఆగిపోయినట్లు తెలిపారు. దీనివల్ల అబ్స్ట్రక్టివ్ జాండీస్ ఏర్పడి రోగికి టైప్ 2 డయాబెటిస్ హైపర్ టెన్షన్ స్వాత శ్వాస సంబంధించిన సమస్యలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో గ్యాస్ట్రోఎంటరాలజీ అంకాలజీ, అనస్తీసియా వైద్య బృందం ఒక నిర్ధారణకు వచ్చి ఇందుకుగాను విపుల్ శస్త్ర చికిత్స మార్గమని భావించి రోగి ప్రాణాలను కాపాడేందుకు అణస్తీసియా ఇచ్చి ప్యాంక్రియా టికోడ్యూడే నెక్టమి నిర్వహించి క్లిష్టమైన పరిస్థితిలో శస్త్ర చికిత్స చేసి తల భాగంలో ఉన్న గడ్డతోపాటు పిత్తనాలను తొలగించినట్లు పేర్కొన్నారు. సాధారణంగా ప్యాంక్రియాస్ అగ్నాశయం సంబంధిత వ్యాధులు ప్రారంభ దశలో ఎక్కువగా లక్షణాలు చూపించకపోయినాకీలక అవయవాలను ప్రభావితం చేసినప్పుడు అకస్మాత్తుగా ప్రాణాపాయ స్థితికి దారి తీస్తాయన్నారు. ముఖ్యంగా ప్యాంక్రియాస్ తల భాగంలో ఏర్పడే గడ్డ లేదా కణితి, కాలేయం నుంచి పిత్తరసం ప్రవహించే నాళాన్ని అడ్డుకోవడం వల్ల అబ్ స్ట్రక్టివ్ జాండీస్ ఏర్పడుతుందని తెలిపారు. ఈ పరిస్థితిని సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, అవయవ వైఫల్యం, కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో తొందరగా నిర్ధారణ, ఆధునిక ఇమేజింగ్ పరీక్షలు మరియు సమయానికి జరిగే క్లిష్టతరమైన శస్త్రచికిత్సే ప్రాణాలను కాపాడ గలగడమే మార్గమని, ఇలాంటి అత్యంత క్లిష్టమైన మరియు అధిక ప్రమాద స్థితిలో, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్?పేట్ వైద్యులు ఒక మధ్య వయస్కుడైన రోగి ప్రాణాలను విపుల్ ప్యాంక్రియాటికోడ్యూడెనెక్టమీ విపిల్ సర్జరీ అనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా కాపాడినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి మరియు ముందే ఉన్న ఇతర వ్యాధులను దృష్టిలో ఉంచుకుని ఐసీయూలో ఉంచి సన్నిహిత పర్యవేక్షణ చేస్తున్న సందర్భంలో శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తడంతో వెంటిలేటర్ సహాయం, ఆక్సిజన్ థెరపీ, యాంటీబయోటిక్స్, నొప్పి నివారణ, పోషకాహార సహాయం మరియు నిరంతర క్రిటికల్ కేర్ అందించినట్లు తెలిపారు . ఈ సమావేశంలో ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర, ఎ. వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ యువజన సేవా సమితి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం

**పటాన్చెరు జనవరి 25 ప్రభాత సూర్య:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ యువజన సేవా సమితి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి. రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. హాజరైన స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, నర్రా బిక్షపతి, పృథ్వీరాజు, వెంకటేష్, శ్రీ రాములు, నూతన అధ్యక్షులు బి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## స్పటిక లింగేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి25:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలోని స్పటిక లింగేశ్వరస్వామి 14 వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి స్పటిక లింగేశ్వరస్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సుప్రసిద్ధ స్పటిక లింగేశ్వరస్వామి 14 వ వార్షికోత్సవం పురస్కరించుకొని స్వామి నీ అమ్మ వారిని దర్శించుకోవడం చాలా సంతోషకరం అన్నారు.రెండవరోజు స్వామి అమ్మవారి కల్యాణోత్సవం లో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం అన్నారు.దౌల్తాబాద్ గ్రామంలో స్వామి వారి వార్షికోత్సవం సందర్భంగా ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు.స్పటిక లింగేశ్వరస్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు,అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు,సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు.ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ సర్పంచి వావిలాల సంగీత నర్సింలు,ఉప సర్పంచి పటేల్ శేఖర్ గౌడ్,బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,బి ఆర్ ఎస్ యువజన విభాగం నాయకుడు తుమ్మలపల్లి కిశోర్,ప్రభు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**సశీస్థాన్ నారాయణపూర్, జనవరి 25(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ గురుకుల పాఠశాల సర్వేలు పూర్వ విద్యార్థుల సౌజన్యముతో, సర్వేలు గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు,సిబ్బంది కి ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం రోజు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమములో డా. బి నరేందర్ రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డా. ప్రసాద్, డా. విజయా రావు, పూర్వ విద్యార్థి డాక్టర్లు డా. యు.యాదగిరి, డా. జె. రాము,కామినేని దంత వైద్య కళాశాల మొబైల్ వైద్య బృందం పాల్గొని ఉచిత వైద్య, దంత సంబంధిత సేవలు అందజేశారు. పూర్వ విద్యార్థి వేణు కుమార్ ఉచిత మందులను అందచేశారు. ఈ కార్యక్రమంలో అల్యూమిని అధ్యక్షులు బి. నరేందర్ రెడ్డి, కోశాధికారి యన్. పురుషోత్తం రెడ్డి, అల్యూమని సలహాదారులు మల్లేశం, యం.రాజశేఖర్ రెడ్డి, సీనియర్ సభ్యులు చెన్న రాజా, సతీష్, వేణుకుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు కేరీయర్ గైడెన్స్ కార్యక్రమాన్ని కూడా చేపట్టారు.





## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం...బి కే ఆర్

**కుత్బుల్లాపూర్, జనవరి 25 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం డివిజన్ లో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫౌండేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి బస్తీలలో ఉంటున్నటువంటి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే ఏకైక లక్ష్యమని తెలియజేశారు. ఇకనుంచి నియోజకవర్గంలో కూడా వైద్య సేవలు మరింత వేగవంతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ నాయకులు పండగ వెంకటేష్, శ్రీశైలం యాదవ్, సాధు యాదవ్, మహేష్, శివారెడ్డి, గణేష్, నరసింహారెడ్డి, జగన్ ముదిరాజ్, శివ గౌడ్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## క్రికెట్ మ్యాచ్ కి సెలెక్ట్ అయిన నలంద విద్యార్థి

**యాదాద్రి భువనగిరి, జనవరి 25( ప్రభాత సూర్య):** మహాత్మాగాంధీ యూనివర్సిటీ నిర్వహించిన క్రికెట్ సెలెక్షన్ కి నలంద డిగ్రీ కళాశాల బి. కం (సి ఎ) మొదటి సం,,రం విద్యార్థి మబ్బుల్ ఎన్నికైయ్యాడు. సెలెక్ట్ అయిన క్రికెట్ టీమ్ మెంబర్స్ కర్ణాటక రాష్ట్రం మైసూర్ లో జరగబోయే మ్యాచ్ ఆడటానికి నేడు యూనివర్సిటీ నుండి మైసూర్ కి బయలుదేరారు. సెలెక్ట్ అయిన మబ్బుల్ ని నలంద డిగ్రీ కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం అభినందించారు.



## ఎంజి యూనివర్సిటీలో జాతీయ ఓటర్ల దినోత్సవం - డాక్టర్ కేశవులు ముదిరాజ్



**నల్గొండ ప్రభాత సూర్య :** ప్రజాస్వామ్యానికి పునాది ఓటర్లు అని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మాగాంధీ విశ్వవిద్యాలంలో నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ద్వారా పార్లమెంట్ సభ్యులను, శాసన సభ్యులను చట్ట సభలకు పంపించేందుకు ఓటు హక్కు కల్పించారని చెప్పారు. జాతి, మతం, కులం అన్న బేధం లేకుండా దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించేందుకు పౌరులకు ఇచ్చిన హక్కు ఓటు హక్కు అని వివరించారు. గతంలో బీ ఎల్ వో ల ద్వారా, తహసీల్దార్ల ద్వారా ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేసుకునేవారని, ప్రస్తుతం ఎన్నికల కమిషన్ 2026 జనవరి 1 వ తేదీ నుంచి మన మొబైల్ నుంచి ఆన్లైన్ లో యాప్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.మారం వెంకటరమణారెడ్డి, డా.మురళీనాయక , సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీహరి, మర్రి గణేష్ రాజు, శివశంకర్, చిన్న మహేష్, చక్రవర్తి , మురళి తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేయాలి..



మాజీ మంత్రి హరీష్ రావు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి25:** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ పై మళ్ళీ బి ఆర్ ఎస్ జండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.ఆదివారం నర్సాపూర్ మున్సిపాలిటీ లోని నాల్గవ వార్డుకు చెందిన బీజేపీ నాయకులు మహేందర్ గౌడ్ తో పాటు యువకులు,మహిళలు పెద్ద ఎత్తున ఆ పార్టీకి రాజీనామా చేసి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు సమక్షయంలో బి ఆర్ ఎస్ పార్టీలో భారీగా చేరారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి హరీష్ రావు మాట్లాడుతూ నర్సాపూర్లో కాంగ్రెస్ ,బీజేపీ



నాయకుల మాయమాటలు నమ్మవద్దని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా పనిచేసి నర్సాపూర్ మున్సిపాల్టీలో గులాబీ జెండా ఎగురవేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ లేబర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,చిన్న చింత కుంట మాజీ సర్పంచి సురేష్ గౌడ్,నాయకులు బాల్ రెడ్డి,బిక్షపతి, రవీందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.



## గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ చౌరస్తా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం కూకట్ పల్లి ఐడియల్ చెరువు వద్ద నిర్వహించిన గ్యార్మీ వేడుకలకు మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తూము మనోజ్, గౌస్, సమీర్, అహ్మద్, ఆమేర్, అఫ్రోజ్, నాని, అన్నూ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర మహోత్సవలు

ప్రత్యేక పూజలలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 25 (ప్రభాత సూర్య) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర సందర్భంగా, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం జాతర నిర్వహణకు సంబంధించి పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖలు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాల కోసం వదిలిన స్థలాన్ని ఆక్రమిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రభాత సూర్య) :** ప్రజోపయోగం కోసం వదిలిన ప్రతి గజం స్థలాన్ని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని వసంత నగర్ డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్ లో కబ్జాకు గురైన సుమారు ఎకరం స్థలాన్ని హైడ్రా గత శుక్రవారం తిరిగి స్వాధీనం చేసుకుంది. గత ప్రభుత్వంలోని నాయకులు, కొంతమంది గుండాలు పార్కు స్థలాన్ని కబ్జా చేసి రూములు వేసి దొంగ డాక్యుమెంట్లు సృష్టించారు. దీనిపై కాలనీవాసులు ఎన్నిసార్లు గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఈ సమస్యను స్థానికులు రమేష్ కి విన్నవించడంతో ఆయన సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే పార్కు స్థలాన్ని కాపాడాలని అధికారులను ఆదేశించడంతో హైడ్రా చర్యలు తీసుకుని కబ్జాలను తొలగించి స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయడం జరిగింది. దీనిపై స్థానికుల్లో ఆనందం వ్యక్తం అవుతుంది. ఆదివారం పార్క్ వద్ద సమావేశం ఏర్పాటు చేసి రమేష్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. పార్కు స్థలాన్ని రక్షించేందుకు తమకు అండగా నిలిచినందుకు అభినందించారు. కాలనీలోని మౌలిక సమస్యలను వారు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతోపాటు 94 ఎకరాల గోపాల్ నగర్ లేఔట్ లో ఉండాల్సిన మరో రెండు పార్కు స్థలాలు సైతం కబ్జాకు గురి అయ్యాయని వాటిని కూడా హైడ్రా సహాయంతో తొలగించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులు, చెరువులు, కుంటలు కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఇందుకు నల్లచెరువు, సున్నం చెరువు సాక్ష్యం అన్నారు. అంతకు ముందు కెపిహెచ్బి కాలనీ సిక్స్ పేస్ పరిధిలోని అబ్దుల్ కలాం పార్కును రమేష్ స్థానికులతో కలిసి సందర్శించారు. పార్కును పరిశీలించి అక్కడ అవసరమైన ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. పార్కు నిర్వాహకులను అభినందించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు వినోద్ ఆయా పార్కుల్లో ప్రజలు కూర్చునేందుకు సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ప్రవీణ్ కుమార్, అప్పారావు, గంధం రాజు, చవ్వ శ్రీనివాస్, వినోద్ కుమార్, కిల్లరి శ్రీనివాస్, అరవింద్ రెడ్డి, రామారావు, రాజుగారు, సంధ్యా, రజిత, గోపాల్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ చైతన్య, శివారావు, సునీల్ రెడ్డి, కిరణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి

# వైద్య పరీక్షలు చేయించుకోవాలి

### ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, జనవరి 25 (ప్రభాత సూర్య) :** మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకుని వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యంగా ఉండగలుగుతారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బాలాజీ నగర్ డివిజన్, కైతలాపూర్ రాఘవేంద్ర సొసైటీ కమ్యూనిటీ హాల్లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ, సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం, వసుంధర ఆస్పటల్ వారి సహకారంతో హెల్త్ క్యాంప్ కార్యక్రమానికి కుకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బండి రమేష్ కి బస్తీ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తూము మనోజ్, రాఘవేంద్ర సొసైటీ అధ్యక్షురాలు కైలా, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా సుశీల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మహేష్, బస్తీ



సభ్యులు రూప, స్వామి గౌడ్, బీరప్ప, లక్ పతి, వెంకటేష్, సతీష్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా మియాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం..

### విద్యార్థినులకి రామప్రభు చే శానిటైజర్ కిట్లు పంపిణీ..



**మియాపూర్ ప్రభాత సూర్య :** మియాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల, మక్త మహబూబ్ పేట్ పాఠశాల లో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా సంఘ సేవకులు, ప్రజా నాయకులు రామప్రభు చే విద్యార్థినులకు శానిటైజర్ కిట్లు పంపిణీ చేశారు. నేటి బాలికలే రేపటి మహిళలు సృష్టి కీ జీవం పోసే మాతృ మూర్తులు, వారిని భూమి కి ఉన్న సహనం తో పోల్చిన , ఆకాశంలో సగం అన్న అతిశయోక్తి కాదు అలాంటి బాలికలు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుని శారీరకంగా, మానసికంగా బలంగా ఉండి అన్నీ రంగాలలో రాణించాలని, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏది లేదు అంటూ నిరూపించాలని రామప్రభు అన్నారు. బాలికలందరికీ అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమం లోపురుషోత్తంయాదవ్ ,రాచమల్ల నాగేశ్వర్ గౌడ్,నిమ్మల రామకృష్ణ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, రాజశేఖర్, గిరి, గంగాధర్, భాగ్యమ్మ, జ్యోతి, లతా, స్వరూప, ఎడ్ల కల్పన లతో పాటు పాఠశాలల ప్రిన్సిపాల్ లు వసుంధర, శ్రీకాంత్, భాగ్య ,రేఖ, రాజుయాదవ్, అట్టేపల్లి లక్ష్మీనారాయణ ట్రస్ట్ , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యానికి ప్రాణం ఓటు హక్కు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 25:** 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మహిపాల్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఓటు హక్కు వినియోగం ఎంతో కీలకమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం ఆర్?డీఓ కార్యాలయ ప్రాంగణంలో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, అల్లూరి సీతారామరాజు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పురపాలక సంఘ ప్రతినిధులు, రెవెన్యూ, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.



## సందర్శకులను ఆకట్టుకున్న హస్తకళా ఉత్సవం...

**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లోని శిల్పారామంలో చత్తీస్గడ్ గాంధీ శిల్పబజార్ హస్తకళా ఉత్సవం సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది. బస్తర్ జిల్లాకు చెందిన గోండ్ పెయింటింగ్, మెటల్ క్రాఫ్ట్స్, వెదురుతో తయారు చేసిన వస్తువులు గురుఅలంకరణ వస్తువులు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం ఒడిస్సి మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. శ్రీమతి సుస్మిత మిశ్ర శిష్య బృందం ఒడిస్సి నృత్య ప్రదర్శనలో శుక్లాం బరధరం, స్థాయి, శ్రీహరిస్తోత్రం, బసంత్ పల్లవి, సంజనిరి, తరంగ్, మొఖ్య అంశాలను దివ్యశ్రీ , ఆర్వీ, సౌమ్య, ఆద్య, సంప్రీతి, అంకిత, తన్వి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీమతి నిహారిక చౌదరి గారి శిష్య బృందం దంతం భజామి, బ్రహ్మాంజలి, జతిస్వరం, దశావతార శబ్దం, అన్నమాచార్య, శివ తాండవ స్తోత్రం, జావళి, కూచిపూడి తల్లికి వందనం మొదలైన అంశాలను సమన్వి, లాలిత్య, మనస్విని, శ్రీష్టి, శృతి, నిత్య, హిమాన్వి, కైరా, నైనికా, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.





## ఘనంగా మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నేత రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, దోప్పలపూడి వినోద్ చౌదరి ,శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము లు మన్నే నరేందర్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కేక్ కట్ చేయించి సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం సద్భావనకు చిహ్నంగా నిలిచింది.

# లక్ష్యంతో చదవాలి ఉన్నతంగా ఎదగాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య • కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులతో కలిసి భోజనం సౌకర్యాలపై ఆరా





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 25 :** విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఉద్బోధించారు. నారాయణఖేడ్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నారాయణఖేడ్ శాసనసభ్యుడు సంజీవరెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆదివారం ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలో అందిస్తున్న వసతులు, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థు లకు భోజన సమయం కావడంతో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, భోజనం రుచిగా ఉందా, ఏవైనా సమస్యలు ఉన్నాయా అంటూ విద్యార్థులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. భోజనం నాణ్యంగా ఉందని, మెనూ ప్రకారమే అందిస్తున్నారని విద్యార్థులు కలెక్టర్‌కు తెలిపారు. డైనింగ్ హాల్ లేకపోవడంతో భోజన సమయం లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, లక్ష్యంతో చదువుకుంటే అనుకున్నది సాధించవచ్చని అన్నారు. చదువుపై పూర్తి దృష్టి కేంద్రీకరించి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. శాసనసభ్యులు సంజీవరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ విద్యా విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు నారాయణఖేడ్ పట్టణంలోని అర్బన్ ఫారెస్ట్?ను పరిశీలించారు. స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడి వసతి సౌకర్యాలు, నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రంథాలయంలో సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించాలి






జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 25:** యువతే దేశ భవిష్యత్తు అని, ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సంగారెడ్డి స్థానిక ఐబీ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థులు, అధికారులు, కళాకారులు, ఉద్యోగులు, యువత తదితరులతో పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు, ఓటు వినియోగం ఎంత కీలకమో ప్రజలకు అవగాహన కల్పించేందుకే జాతీయ ఓటరుదినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. సక్రమమైన ఓటరు జాబితాతోనే పారదర్శక ఎన్నికలు సాధ్యమవుతాయని, అప్పుడే సరైన నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయమై చుట్టుపక్కల వారిలో అవగాహన కల్పించడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం కేవలం 50 నుంచి 60 శాతం వరకు మాత్రమే ఉందని, అర్బన్ ఓటర్లలో ఓటు హక్కు వినియోగంపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా బీఎల్ఓలు, విద్యార్థులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, సులభంగా వినియోగించుకునేలా అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపా రు. మంచి నాయకత్వాన్ని ఎన్నుకునేలా ఓటు వేయాలని, ప్రతి ఎన్నికలోనూ ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించి దేశ అభివృద్ధి, భవిష్యత్తుకు దోహదపడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, పారదర్శక ప్రజాస్వామ్యానికి ఓటు వేయడం తప్పనిసరి అని అన్నారు. మొట్ట మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే అనుభూతి ఎంతో గొప్పదని అన్నారు. యువతే దేశ భవిష్యత్తుకు పునాది అని, ఓటు ఒక వజ్రాయుధం లాంటిదని తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకొని తమకు నచ్చిన నాయకున్ని ఎన్నుకోవాలని యువతకు సూచించారు. అంతకుముందు అందరిచేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కొత్తగా నమోదైన యువ ఓటర్లకు ఓటరు ఐడీ కార్డులు ఇచ్చారు. ఉత్తమ సేవలు అందించిన బూత్ లెవల్ అధికారులను (బీఎల్ఓలు) సర్టిఫికెట్లతో సన్మానించారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జ్యోతి, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులు, అఖిలేష్ రెడ్డి, రామాచారి, జగదీష్, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, డీఎం అండ్ హెచ్‌వో వసంత్ రావు, తహసిల్దార్, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

## నూతన ఆర్యవైశ్య సంఘం



**ఆలేరు, జనవరి 25(ప్రభాత సూర్య):** ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారం స్థానిక ఆర్యవైశ్య భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు అన్నగారి శ్రీనివాస్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పసునూరు వీరేశం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో సుమారు పది శాతం ఆర్యవైశ్యులు ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీలలో, శాసనసభల్లో, అలాగే నామినేటెడ్ పదవుల్లో ఆర్యవైశ్యులకు తగిన ప్రాతినిధ్యం లభించకపోవడం శోచనీయమని అన్నారు. వాసవి క్లబ్, ఇతర సేవా సంస్థల ద్వారా ఆర్యవైశ్యులు రాష్ట్రంలోనే కాకుండా దేశంలో, 16 విదేశాలలో కూడా విశేషమైన సమాజ సేవలు అందిస్తున్నారని తెలిపారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు దామాషా ప్రాతిపదికన ఆర్యవైశ్యులకు అవకాశాలు కల్పించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని ఈ సమావేశం ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా నాగబండి మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా హరిత వెంకటేష్, కోశాధికారిగా కస్తూరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా జిల్లా శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా పసుపునూరు వీరేశం, సొల్లేటి ప్రకాశం, సముద్రాల సత్యం, గంతే అంజయ్య, గంప కృష్ణ, గంగిశెట్టి వీరేశం, నంగునూరు సురేష్?లను ఎన్నుకున్నారు. మిగిలిన కార్యవర్గ సభ్యులతో కూడా పసునూరు వీరేశం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు ఐడియా శ్రీనివాస్, స్వరాభి సంతోష్, పడకంటి సందీప్, సముద్రాల కల్పన, మురారి శెట్టి వెంకటేష్, నీళ్ల రామన్న, మంచన మల్లేశం, గార్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వభారతి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆలేరు, జనవరి 25(ప్రభాత సూర్య):** ఆలేరు పట్టణంలోని విశ్వభారతి ఉన్నత పాఠశాలలో 2004--2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఉత్సాహంగా నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న సహపాఠులు పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా సమయాన్ని గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొప్పుల బాపురెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, బుచ్చిరెడ్డి, సత్యనారాయణ, ఉపేందర్, శ్రీను, శ్రీదేవి, నలిని, ఉమా శేఖర్, సుజాత, లక్ష్మి తదితరులు పూర్వ విద్యార్థులను ఆశీర్వదిస్తూ, వారు జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు పాఠశాల రోజుల్లో జరిగిన సంఘటనలు, ఉపాధ్యాయులతో గడిపిన అనుభవాలు, మధుర జ్ఞాపకాలను పరస్పరం పంచుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి ప్రదీప్, బేతి మహేందర్, శీను, యాటకిషోర్, బొడ్డు గౌతమ్, సుధాకర్, నరేష్, అరుణ కిరణం, అనురాధ, షబానా బేగం, స్వాతి, రజిని ప్రియతో పాటు ఇతర విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాంబవంతుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఆలేరు, జనవరి 25(ప్రభాత సూర్య):** ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో మార్చి 6, 7, 8 తేదీల్లో నిర్వహించనున్న జాంబవంతుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఆది జాంబవ ధర్మ సమాజం రాష్ట్ర అధ్యక్షులు కిన్నెర సిద్ధార్థ పిలుపునిచ్చారు . ఆదివారం కొలనుపాక గ్రామంలోని ఆది జాంబవ మఠం మాదిగల దేవాలయంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందల సంవత్సరాల చరిత్ర కలిగిన కొలనుపాక మాదిగ మఠానికి సంబంధించిన ఆది జాంబవంతుల గుడిలో గతంలో రజాకార్లు ధ్వంసం చేసిన జాంబవంతుడి విగ్రహాన్ని ఇప్పటివరకు ప్రతిష్టించకపోవడం బాధాకరమని తెలిపారు. ఇప్పుడీ విగ్రహాన్ని జాంబవంతుల ధర్మ సమాజం, మురళి సంధ్య వైశ్య దంపతుల సహకారంతో ప్రతిష్టించనున్నట్లు వెల్లడించారు. ఈ మహత్తర కార్యక్రమానికి జాంబవ సమాజానికి చెందిన వారు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కోఆర్డినేటర్: ఏకు తిరుపతి, ఉపాధ్యక్షులు: మోత్కూరి ఐలయ్య, చింత ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి: నల్ల నర్సింగరావు, కార్యదర్శులు: గ్యాదపాక బాలకృష్ణ, కందుల లక్ష్మి, పల్లెర్ల వెంకటేశం, సూర్య సత్యనారాయణ, మోత్కూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

## షెడ్యూల్ కులములు అభివృద్ధి శాఖ అధికారి గుడికందుల జ్యోతి



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ఎస్సీ వసతి గృహాల్లో బసచేస్తూ విద్యనభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇన్చార్జి షెడ్యూల్ కులములు అభివృద్ధి శాఖ అధికారి గుడికందుల జ్యోతి అన్నారు. ఖమ్మంలోని ఓ ప్రైవేట్ కళాశాల ఆవరణలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణ పునఃశ్చరణ కార్యక్రమాన్ని ఆదివారం ఇన్చార్జి ఏఎస్ సి డి ఓ అబ్దుల్ రావూఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సీ డీడీ జ్యోతి మాట్లాడుతూ వసతి గృహాలు బస చేసే విద్యార్థులు బాగా చదువుకునేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పదోతరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్య విద్యార్థులు భయాన్ని వీడి, ఏకాగ్రతతో చదివితే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ. 10 వేలు ప్రోత్సాహకం తో పాటు కార్పొరేట్ కళాశాలలో ఉచిత వసతి తో కూడిన ప్రవేశం అందిస్తామన్నారు. విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేందుకు బాగా చదవాలని సూచించారు. అనంతరం మోటివేటర్ రమేష్ విద్యార్థులకు పదో తరగతి పరీక్షల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు మురారి అఫ్రున్నిస బేగం కోమలి విజయ హనీఫూన్ స్టాలిన్ మల్లారెడ్డి అబ్దుల్ సత్తార్ వరలక్ష్మి వినోద సునీత శ్రీనివాస్ రమేష్ నరేందర్ బీ శ్రీనివాస్ నరేష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## నా ఓటు - నా హక్కు, ఓటు హక్కు వినియోగమే ప్రజాస్వామ్యానికి పునాది..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్, జె.పి. నగర్, ఎం.ఎ. నగర్, విడీయా కాలనీ, ఆర్?బీఆర్ ఎస్టేట్ ప్రాంతాలలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్?కు చెందిన ప్రజానాయకులు రామప్రభు , ఓటు హక్కు వినియోగం, ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరిస్తూ – ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే బలమైన పునాది అని ఓటర్లకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పకుండా ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు వేయాలని, ఇప్పటికే ఓటర్లుగా ఉన్నవారు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ –చాలా మంది ఓటర్లు ఎన్నికల సమయంలో ఓటు వేయడం లేదని, చదువుకున్న యువత ముందుకు వచ్చి ప్రజాస్వామ్య విలువలను ప్రజలకు వివరించి, మంచి నాయకత్వానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అదే స్ఫూర్తితో అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

## నేలకొండపల్లిలో చారిత్రక స్థలాలను ప్రభుత్వ సంపదను పరిరక్షించాలి

### ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పసుమర్తి శ్రీనివాస్



**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** నేలకొండపల్లి లో చారిత్రక సంపదను ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్ఛార్జ్ పసుమర్తి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న ఆయన నేలకొండపల్లిలో మీడియాతో మాట్లాడుతూ నేలకొండపల్లిలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని చారిత్రక స్థలాల వద్ద అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నేలకొండపల్లి గ్రామ సభ నిర్వహించాలని నేలకొండపల్లి గ్రామ పంచాయతీ గత పాలక వర్గం తరువాత అధికారులు ఇంచార్జి గా ఉన్న సమయం లో జరిగిన ఖర్చులు జమలు బహిరంగ గా తెలియజేయాలని అన్నారు. అక్రమ నిర్మాణాలపై తీసుకున్న చర్యలు పై వివరించాలి. నూతన పాలక వర్గం తో కార్యదర్శి చేసిన తీర్మానలు వివరాలు గ్రామ సభ నిర్వహించకుండా చర్చించకుండా ఎలా నిర్ణయాలు తీసుకుంటారో అధికారులు ప్రజలు కు గ్రామ సభ లో తెలపాలన్నారు.గ్రీన్ బెల్ట్ స్థలంలో మొక్కలు పెంచాలని బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. భైరగిగుట్ట వద్ద జరుగుతున్న పనుల పై వివరణ ఇవ్వాలని కోరారు.లేకపోతే ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో త్వరలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## శ్రీ భవనఋషి భద్రావతి కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి 4వ వార్డ్ మెంబర్ సూరపల్లి వెంకటేష్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 25( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ భవనఋషి భద్రావతి కళ్యాణం మహోత్సవంలో నిర్వహించారు. ఈ కళ్యాణానికి అధ్యక్షులు సూరపల్లి కుచేలు ఇంటి నుండి పట్టు వస్త్రాలు తలంబ్రాలు ర్యాలీగా దేవాలయానికి తీసుకువచ్చిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, 4వ వార్డ్ మెంబర్ సూరపల్లి వెంకటేష్ అనంతరం శ్రీ భవనఋషి భద్రావతి కళ్యాణం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ మెంబర్ కట్ల వనజ భాస్కరాచారి, శ్రీ శివ మార్కండేయ దేవాలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







## మహిళ సంఘాల సభ్యులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి....

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం...
- శాసనసభ్యులు సంజీవరెడ్డి
- నారాయణఖేడ్ రైతు వేదికలో మహిళా సంఘాల ఉత్పత్తులు, విక్రయాల మేళా ప్రారంభం

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 25 :** మహిళా సంఘాల సభ్యులు వ్యాపార వేత్తలుగా ఎదిగి సమాజంలో ఉన్నతంగా రాణించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు.మహిళల ఆర్థిక స్వావలం బనకు, స్వయం ఉపాధికి బాట వేస్తూ మహిళా సంఘాల జాతర పేరిట నారాయణఖేడ్ డివిజన్ స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శన మరియు విక్రయ మేళాను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, నారాయణఖేడ్ శాసనసభ్యుడు సంజీవరెడ్డి తో కలిసి ఆదివారం నారాయ ణఖేడ్ రైతు వేదికలో ప్రారంభించారు. ఈ మేళా ఈరోజు, రేపు రెండురోజులపాటు నిర్వహిస్తు న్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను పరిశీలించారు. ఆయా ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెటింగ్ వివరాలను మహిళలతో నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మహిళా సంఘాల ఆర్థిక ప్రగతిని ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారుచేసిన నాణ్యమైన ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శించి విక్రయించేలా ఈ మేళాను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు పొంది మహిళలు ఏ విధంగా స్వంత వ్యాపారాలు ప్రారంభించి స్థిర ఆదాయం సాధిస్తున్నారో ప్రజలకు తెలియజేయడమే ఈ మేళా ఉద్దేశమన్నారు. నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల మహిళా సంఘాల ఉత్పత్తులు ఇక్కడ ప్రదర్శించారని, ఇతర మహిళలకు స్ఫూర్తిదాయకంగా ఉండేలా సేర్ఫ్, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తులను చూసి పెద్ద మొత్తంలో ఆర్డర్లు ఇచ్చి కొనుగోలు చేయడం ద్వారా మహిళలకు చేయూత నివ్వాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సంజీవరెడ్డి మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం అందించి వారిని వివిధ వ్యాపారాల్లో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్గానిక్ పండ్లు, కూరగాయలు సాగు చేయడం, బోటిక్ నిర్వహణ, ఆహార ఉత్పత్తుల తయారీలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని ప్రశంసించారు. అయితే మార్కెటింగ్, ప్యాకింగ్, లేబెలింగ్?పై మరింత దృష్టి సారించి బల్క్ మార్కెటింగ్ చేపడితే వారి ఆదాయం మరింత పెరుగుతుందని, అందుకు అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. రుణాలు పొందిన మహిళా సంఘాల సభ్యులు ఇతర అవసరాలకు వినియోగించకుండా స్వంత వ్యాపా రాలు ప్రారంభించి స్థిర ఆదాయం పొందే దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్డీఓ అడిషనల్ పీడీ సూర్యారావు, తహసిల్దార్,ఏ పి ఎం లు, డిపిఎంలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మండలంలో పులి కలకలం..

### రాళ్ల జనగాంలో లేగదూడపై దాడి







**యాదగిరిగుట్ట, జనవరి 25(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాలో గత పది రోజులుగా జిల్లా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి, తాజాగా యాదగిరిగుట్ట మండలంలో ప్రత్యక్షమైంది. మండలంలోని రాళ్ల జనగాం గ్రామ పరిధిలో దండబోయిన చంద్రయ్య అనే రైతుకు చెందిన లేగదూడపై పులి దాడి చేసి చంపివేసింది. ఈ ఘటనతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.అధికారుల నిర్ధారణ సమాచారం అందుకున్న అటవీ శాఖ మరియు పోలీస్ అధికారు లు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ లభించిన పాదము ద్రలను పరిశీలించిన అధికారు లు, అది పెద్దపులి అని ధృవీకరించారు. గత కొన్ని రోజులుగా తుర్కపల్లి మండలంలో సంచరిస్తున్న పులి, ఇప్పుడు ఈ ప్రాంతానికి చేరుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు.సీఐ భాస్కర్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించిన యాదగిరిగుట్ట సీఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. పులి సంచారం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రైతులు పొలాల వద్దకు, బావుల దగ్గరకు ఒంటరిగా వెళ్లకూడదని హెచ్చరించారు.

**సర్పంచ్,గ్రామస్తుల విజ్ఞప్తి**

గ్రామ సర్పంచ్ తుమ్మల జ్యోతి నాగరాజ్ గారు మాట్లాడుతూ.. "పులి గ్రామానికి సమీపంలోనే తిరుగుతున్నట్లు ఆధారాలు ఉన్నాయి. ప్రజలు చీకటి పడకముందే ఇళ్లకు చేరుకోవాలి. పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలి" అని కోరారు. కాగా, ప్రాణ నష్టం జరగకముందే అధికారులు వెంటనే స్పందించి, పులిని బంధించి జూ పార్కుకు తరలించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

యాదగిరిగుట్ట మండలంలో పులి కలకలం..
రాళ్ల జనగాంలో లేగదూడపై దాడి

**యాదగిరిగుట్ట, జనవరి 25(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాలో గత పది రోజులుగా జిల్లా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న పెద్దపులి, తాజాగా యాదగిరిగుట్ట మండలంలో ప్రత్యక్షమైంది. మండలంలోని రాళ్ల జనగాం గ్రామ పరిధిలో దండబోయిన చంద్రయ్య అనే రైతుకు చెందిన లేగదూడపై పులి దాడి చేసి చంపివేసింది. ఈ ఘటనతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.అధికారుల నిర్ధారణ సమాచారం అందుకున్న అటవీ శాఖ మరియు పోలీస్ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ లభించిన పాదముద్రలను పరిశీలించిన అధికారులు, అది పెద్దపులి అని ధృవీకరించారు. గత కొన్ని రోజులుగా తుర్కపల్లి మండలంలో సంచరిస్తున్న పులి, ఇప్పుడు ఈ ప్రాంతానికి చేరుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు.సీఐ భాస్కర్ రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించిన యాదగిరిగుట్ట సీఐ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. పులి సంచారం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రైతులు పొలాల వద్దకు, బావుల దగ్గరకు ఒంటరిగా వెళ్లకూడదని హెచ్చరించారు.

**సర్పంచ్,గ్రామస్తుల విజ్ఞప్తి**

గ్రామ సర్పంచ్ తుమ్మల జ్యోతి నాగరాజ్ గారు మాట్లాడుతూ.. "పులి గ్రామానికి సమీపంలోనే తిరుగుతున్నట్లు ఆధారాలు ఉన్నాయి. ప్రజలు చీకటి పడకముందే ఇళ్లకు చేరుకోవాలి. పశువులను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలి" అని కోరారు. కాగా, ప్రాణ నష్టం జరగకముందే అధికారులు వెంటనే స్పందించి, పులిని బంధించి జూ పార్కుకు తరలించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## జెల్ల చామయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత -

**నల్గొండ ప్రభాత సూర్య:** ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన జెల్ల చామయ్య చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. వారి సతీమణి పార్వతమ్మ ను పరామర్శించి కుటుంబానికి 1998-99 పదవ తరగతి బ్యాచ్,6,500 రూపాయలు, మరియు 1999 - 2000 పదవ తరగతి బ్యాచ్ 9,000 రూపాయలను ఆర్థిక సహాయ సహకారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి జానీ, సింగం ప్రవీణ్, కామాల లింగయ్య, జనార్ధన్, పరమేష్, నగేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేడు 77వ జాతీయ జెండా ఆవిష్కరణ

### నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత



**నల్గొండ ప్రభాత సూర్య :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుపున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో నల్గొండ కేంద్రంలోని శివాజీ నగర్? టిటిడి కళ్యాణ మండపం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడనుంది కావున పార్టీ నాయకులు, కార్యకర్తల హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడమైనది స్థలం శివాజీ నగర్,నల్లగొండ సమయం ఉదయం 10:00 హాజరు కాగలరని మనవి




# ప్రైవేట్ టీచర్లకు అండగా ఉంటాం

## ప్రవేట్ టీచర్స్ క్యాలెండర్ ఆవిష్కరణలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ

**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆవిష్కరించారు ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ టీచర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అలాగే ఖమ్మం జిల్లాలో ఉన్న మంత్రులతో మాట్లాడి ప్రైవేట్ టీచర్లకు ఆరోగ్య భద్రత మరియు ప్రమాద బీమా సౌకర్యం కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామాల కాంతారావు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారానికై హామీ ఇచ్చి క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసిన సత్యనారాయణ గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమకు జిల్లాలో అన్ని విధాల అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు ఎడెల్లి వెంకట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వెంకట్ ట్రెజరర్ శ్యాంసన్ జిల్లా లీగల్ అడ్వైజర్ శ్రీనివాస్ జిల్లా నాయకులు రవి సుధాకర్ మల్లికార్జున్ సలీం వెంకన్న అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి వేడుకల్లో పాల్గొన్న కార్తీక్ రెడ్డి





**గండిపేట్, : సూర్య ప్రతినిధి:** ఆ సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. ఆదివారం రథసప్తమి వేడుకలను పురస్కరించుకొని అత్తాపూర్‌లోని శ్రీ సూర్య భగవాన్ ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా సూర్య భగవాన్‌కు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్తీక్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు భక్తులకు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రత్యేక పూజల్లో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

# రాజేంద్రనగర్ సర్కిల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బీ.సురేందర్ రెడ్డి




**గండిపేట్?, : సూర్య ప్రతినిధి:** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పొందడం సామాజిక బాధ్య?త అని రాజేంద్రనగర్ సర్కిల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బీ.సురేంద?ర్ రెడ్డి అన్నారు. ఓటర్ల జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా డిప్యూటీ కమీషనర్ బి.సురేందర్ రెడ్డి రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం నుంచి వివేకానంద విగ్రహం వ?ర?కు అధికారులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు అనేది సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యతగా అభివర్ణించారు. అందుకే ఓటు హక్కుకు న?మోదు చేయించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. ఓటు ప్రథమ హక్కు, ప్రతి ఒక్క భారత పౌరుడు ఓటుహక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యం కపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీలు, డిప్యూటీ ఈఈలు, ఏఈఈలు, సూపరింటెండెంట్లు, బిల్ కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది, పట్టణ పౌరులు పాల్గొన్నారు.



# సమాజ సేవే లక్ష్యంగా శ్రీ వాసవి సేవాసమితి సేవలు



**సూర్యాపేట /ప్రభాతసూర్య:** సమాజ సేవ లక్ష్యంగా శ్రీ వాసవి సేవా సమితి సేవలు అందిస్తుందని శ్రీ వాసవి సేవాసమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణా ఫ్యాన్స్ బిల్డింగ్ లో శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనీ ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల క్రితం శ్రీ వాసవి సేవా సమితి స్థాపించి ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ముఖ్యంగా అట్టడుగు వర్గాల ఉన్న ఆర్యవైశ్యులకు విద్య, వైద్యం కు సహకారం అందిస్తుందని తెలిపారు. శ్రీ వాసవి సేవాసమితిలో సభ్యత్వం తీసుకున్న వారికి రెండు సంవత్సరాల పాటు కార్పొరేట్ హాస్పిటల్లో రాయితీ కనిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐదుగురు పేద ఆర్యవైశ్యులకు మందులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ చైర్మన్ గా ఈగ దయాకర్ గుప్త, గౌరవ సలహాదారులుగా గోపారపు రాజు అధ్యక్షులుగా బచ్చు పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా దేవర్శెట్టి నాగరాజు, కోశాధికారిగా సోమా ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి లు,సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. గరినే సాయి కుమార్ ,గరినే సంతోష్ కుమార్,గరినే ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యదర్శి బానూరు నాగేంద్రం,ప్రవీణ్,కళ్యాణ్, చల్లా ప్రకాష్,మారం గోవింద్, రాఘవేంద్ర,బిక్కుమల్ల ఉపేందర్,నూక వెంకటేశం గుప్త తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే ప్రధాని మోడీ ప్రధాన ధ్యేయం

## కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్





**గండిపేట్?, : సూర్య ప్రతినిధి:** ప్రజల సంక్షేమమే భారత ప్రభుత్వ ధ్యేయమని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. ప్ర?ధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్-130వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని కిస్మత్‌పూర్‌లోని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు భీమార్జున్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని నిరుడు శేఖర్ ముదిరాజ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సంద?ర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ప్రజలు ప్రధాని మోడీ నాయకత్వం పట్ల ఎంతో విశ్వాసంతో ఉన్నారని వివరించారు. మన్ కీ బాత్ కార్య?క్ర?మంతో ఎంతో మందికి తన మనసులోని భావాలను ప్రజలతో నేరుగా పంచుకుంటున్నట్లు వెల్ల?డించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్, బండ్లగూడ బిజెపి అధ్యక్షులు మహేష్, శ్రీధర్ రెడ్డి, నాగభూష?ణం, నరేష్, మహాలింగం, పవన్ సాయి, సాయి రెడ్డి, ప్రవీణ్ గౌడ్, గంగని అరుణ్, లక్ష్మణ్ ముదిరాజ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా ప్లాట్లను మాకు ఇప్పించండి






## ప్లాట్ల యజమానులు

**తుర్కయంజాల్,జనవరి 25, ప్రభాత సూర్య:** రూపాయి రూపాయి పోగు చేసి పిల్లల భవిష్యత్తు కోసం ఆదిభట్ల సర్కిల్ పరిధి లోని తొర్రూరు డివిజన్ కోహెడ రెవెన్యూ సర్వే నెంబర్ 131, 132, 150 లలో 1989, 1992 సంవత్సరంలో ప్లాట్లు కొన్నామని, కొంత మంది వ్యక్తులు సరైన పత్రాలు లేకుండా వచ్చి తమ పై దౌర్జన్యం చేస్తున్నారని జగన్నాథపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం కోహెడ రెవెన్యూ సర్వే నెంబర్ 131, 132, 150 లలో ప్లాట్ ఓనర్స్ ప్లాట్లను చదును చేస్తుండగా ల్యాండ్ ఓనర్ లు మేమే అంటూ పనులను అడ్డుకున్నారు. ఈ విషయమై పోలీసులకు సమాచారం అందటంతో ఇరు వర్గాలతో మాట్లాడి సర్ది చెప్పి ఆక్కడ నుంచి పంపించి వేశారు. ఈ సందర్భంగా జగన్నాథపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భూ బాధితులు మాట్లాడుతూ కోహెడ రెవెన్యూ సర్వే నెంబర్ 131, 132, 150 లలో 1992 సంవత్సరం నుంచి ప్లాట్లు కొంటూ వచ్చామన్నారూ. 1993 సంవత్సరంలో ల్యాండ్ మాదంటూ కొంతమంది వ్యక్తులు కోర్టు లో కేసు వేయడం జరిగిందన్నారు. 2005 సంవత్సరంలో సదరు లేఔట్ ఓనర్లకు కేసు ఫేవర్ గా వచ్చిందని, ఆలాగే 2014 సంవత్సరంలో కూడా ప్లాట్ల ఓనర్లకు కేసు ఫేవర్ గా వచ్చిందని పేర్కొన్నారు. తర్వాత నాలుగు వారాల లో రికార్డు లను పరిశీలించి ఆర్డర్ జారీ చేయాలని హై కోర్టు జిల్లా జాయింట్ కలెక్టర్ ను ఆదేశించిందనీ వారు తెలిపారు. ఇప్పటి వరకు 9 నెలలు గడుస్తున్న జాయింట్ కలెక్టర్ వాయిదా వేస్తూ వస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు రికార్డు లను పరిశీలించి తమకు రావాల్సిన ప్లాట్లను తమకు వచ్చేలా చూడాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాథపురం ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రవీందర్ రెడ్డి, రమేష్, సుధా నిధి, సురేందర్ రెడ్డి, సంతోష్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.



